# డిగ్రీ కళాశాల అభివృద్ధికి అండగా నిలుస్తాం

## -కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ఏకగ్రీవంగా తీర్మానం

## -సంఘం అధ్యక్షులు మాధవరపు అశోక్ బాబు, ఉపాధ్యక్షులు పాగి బాలస్వామి





**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం అండగా నిలవాలని కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శుక్రవారం మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ శాస్త్రి అధ్యక్షతన సంఘం కో-ఆర్డినేటర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు మాధవరపు అశోక్ బాబు, ఉపాధ్యక్షులు పాగి బాలస్వామి, సెక్రెటరీ మహమ్మద్ జమీర్, జాయింట్ సెక్రెటరీ పోతినేని హనుమంతరావు, ట్రెజరర్ బొగ్గుల మదన్ మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ చావా రామచంద్ర రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పల్లపోతు కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలకు తగు సూచనలు చేశారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందరూ కృషి చేస్తారని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. కళాశాల అభివృద్ధి కొరకు సభ్యులు చూపిస్తున్న సహాయ సహకారాలకు కళాశాల ప్రిన్సిపల్ శాస్త్రి ధన్యవాదాలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ కె.రవికుమార్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపక బృందం పూర్వ విద్యార్థి .సంఘ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అలుమ్ని కో-ఆర్డినేటర్ జి. అరుణ, అధ్యాపకులు డాక్టర్ ఎస్ ఇందిర, డాక్టర్ కె.వీరన్న, ఎం.శ్రీనివాసరావు, అధ్యాపకేతర బృందం శ్రీ హరినాథ్ బాబు, వెంకటేశ్వరరావు, అహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శుక్రవారం మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం సమావేశం ప్రిన్సిపాల్ శాస్త్రి అధ్యక్షతన సంఘం కోఆర్డినేటర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు మాధవరపు అశోక్ బాబు ఉపాధ్యక్షులు పాగి బాలస్వామి, సెక్రెటరీ మహమ్మద్ జమీర్, జాయింట్ సెక్రెటరీ పోతినేని హనుమంతరావు, ట్రెజరర్ బొగ్గుల మదన్ మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ చావా రామచంద్ర రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పల్లపోతు కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల తగు సూచనలు ఇవ్వడం జరిగింది. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందరూ కృషి చేస్తారని ఈ సందర్భంగా వారు హామీ ఇవ్వడం జరిగింది. కళాశాల అభివృద్ధి కొరకు సభ్యులు చూపిస్తున్న సహాయ సహకారాలకు కళాశాల ప్రిన్సిపల్ శాస్త్రి ధన్యవాదాలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ కె.రవికుమార్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపక బృందం పూర్వ విద్యార్థి సంఘం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అలుమ్ని కోఆర్డినేటర్ జి. అరుణ, అధ్యాపకులు డాక్టర్ ఎస్ ఇందిర, డాక్టర్ కె.వీరన్న, ఎం.శ్రీనివాసరావు, అధ్యాపకేతర బృందం శ్రీ హరినాథ్ బాబు, వెంకటేశ్వరరావు, అహ్మద్ పాషా పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి

మధిరటౌన్, జనవరి 26: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు పూర్వ విద్యార్థి సంఘం తెలియచేసింది. శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపాల్ శాస్త్రి అధ్యక్షతన కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యుల తో జరిగిన సమావేశంలో కళాశాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. కళాశాలకు కావల్సిన అదనపు తరగతి గదులు, సైన్స్ సెక్షన్ల పునఃప్రారంబం, ఇతర మౌలిక సదుపాయాలు నెలకొల్పేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయే సాదించేలా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవి కుమార్, అధ్యాపకులు అరుణ, ఇందిర, వీరన్న పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరరావు, జమీర్, ఉపాధ్యక్షులు పాగి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.